చిరుధాన్యాల్లో ఎన్నో పోషకాలు

జహీరాబాద్, జనవరి 23 : చిరుధాన్యాల్లో ఎన్నో పోషకాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళలు కోరారు. మంగళవారం జహీరాబాద్ మండలంలోని జీడిగడ్డతండాలో పాత పంటల జాతర నిర్వహించారు. చిరుధాన్యాల పంటల ద్వారా మనుషులకు మంచి తిండి దొరుకుతుందని తెలిపారు. పశువులకు మేత లభిస్తుందని, ప్రతి ఒక్కరు తమ ఇంటి అవసరాల కోసం పాత పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. పాత పంటలతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. చిరుధాన్యాల పంటల సాగుతో భూమికి మంచి పోషకాలు అందుతాయన్నారు. వర్షాధారంగా చిరుధాన్యాల పంటలు సాగు చేసుకొని మంచి ఆహారం గిరిజనులు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చంద్రమ్మ, లక్ష్మమ్మ, దేవ్లిబాయి, జాతర కో-ఆర్డినేటర్ వినయ్‌కుమార్, డీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, చుక్కమ్మ, పూల మ్మ, చిన్న నర్సమ్మ, జనరల్ నర్సమ్మ, లక్ష్మమ్మ, మంజుల, బాలయ్య, రైతులు పాల్గొన్నారు.

జీడిగడ్డతండాలో ఎడ్ల బండ్లకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలి : కలెక్టర్

సంగారెడ్డి, జనవరి 23: రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతపై జిల్లాస్థాయి సమావేశాన్ని ఎస్పీ రూపేశ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు బైకులు నడిపితే పోలీస్‌శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించామ ని చెప్పారు. ముఖ్యంగా లక్డారం, కంది, నో వాపాన్, ముత్తంగి స్వీట్ హార్ట్ కార్నర్, రుద్రా రం గీతం రోడ్, కవలంపేట్, మామిడిపల్లి ఎక్స్‌రోడ్ తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు బ్లాక్‌స్పాట్లలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్. అదర్ సైడ్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జాతీయ రహదారుల అథారిటీ పీడీ, ఆయా అధికారులు, ఎల్ఎన్‌టీ అధికారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్య, పంచాయతీ శాఖల అధికారులు, డీఆర్వో, ఆర్డీవోలు, ఆర్టీసీ ఆర్ఎం, డీఎంలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, పక్కన ఎస్పీ రూపేశ్

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి : అదనపు కలెక్టర్

సంగారెడ్డి, జనవరి 23: విద్యార్థులకు పదోతరగతి కీలకమని, ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాలు సాధించి లక్ష్యాన్ని ఎంచుకోవాలని అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, తెలంగాణ గణితఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో సాధించాల్సిన లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతోపాటు పోటీ పరీక్షల్లో రాణిస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. ముఖ్యంగా గణితం జీవితంలో మనిషిని కచ్చితత్వాన్ని వేగంగా ఆలోచించే మేధస్సును, క్రమశిక్షణను అలవరుస్తుందన్నారు. గణిత ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు నిర్వహిస్తూ గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి లింబాజీ, టీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధారెడ్డి, శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సిద్దేశ్వర్, రామలింగారెడ్డి, కిషన్, రాగ్యానాయక్, రవీందర్, చందర్, పుణ్యానాయక్, రాధాకృష్ణ, శ్రీనివాస్, ధనరాజ్, ఇంద్రారెడ్డి, సుందర్‌రావు, విజయ్‌కుమార్, శిరీష, బాలరాజు పాల్గొన్నారు.

గణిత పరీక్షలో విజయం సాధించిన విద్యార్థికి బహుమతి అందిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్జి

సంగారెడ్డి, జనవరి 23: బార్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం-2024 టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్‌ను జడ్జీతో విడుదల చేయించారు. క్యాలెండర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ అనుకూలంగా ఉందని న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో బార్ కార్యవర్గ సభ్యులు మహేశ్, కృష్ణ, రాంరెడ్డి, శ్రీనివాస్, మానిక్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జుల్ఫాకర్, నాగరాజు, అరుణకుమారి, సతీశ్, రాములుతో పాటు సీనియార్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

ప్రభుత్వ దవాఖానలో కాయకల్ప బృందం తనిఖీ

అందోల్, జనవరి 23: జోగిపేట ప్రభుత్వ దవాఖానను మంగళవారం కాయకల్ప బృందం తనిఖీ చేసి వసతులను పరిశీలించింది. డాక్టర్ ప్రసాద్ నేతృత్వంలోని సభ్యులు దవాఖానలోని అన్ని విభాగాలను పరిశీలించి అందుతున్న వైద్యసేవలు, కల్పించాల్సిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంటర్నల్ తనిఖీలో భాగంగా దవాఖానను తనిఖీ చేశామని, మరోసారి రాష్ట్రస్థాయి బృందం పరిశీలన అనంతరం దవాఖానకు ప్రోత్సాహకం అందజేస్తారన్నారు. కార్యక్రమంలో సూపరిండెంటెండ్ రమేశ్, కాయకల్ప బృందం సభ్యులు కృష్ణవేణి, అమృత, మల్లేశ్వరి, ఆరోగ్యజ్యోతి పాల్గొన్నారు.

అందోల్: జోగిపేట దవాఖానలో వసతులను పరిశీలిస్తున్న వైద్యబృందం

ప్రభుత్వ భూములను రక్షించాలి

- మున్సిపాలిటీల్లో ఓపెన్ ప్లాట్లకు ఇంటి నంబర్లు ఇవ్వొద్దు
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలపై దృష్టి సారించాలి
- టాస్క్‌ఫోర్స్ కమిటీ తగిన చర్యలు చేపట్టాలి
- అధికారుల సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, జనవరి 23: ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్స్, పంచాయతీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ తదితరు శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడటం అత్యంత ప్రధానమైనదన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత రెవెన్యూశాఖదేనని, ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎలాంటి ఓపెన్ ప్లాట్స్, నిర్మాణాలకు ఇంటి నంబర్ ఇవ్వకూడదని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లోనూ అనుమతులు, ఇంటి నంబర్లు ఇవ్వొద్దని, ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో అనుమతులు లేని నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించారు. గ్రామ కంఠం, నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని, ప్రభుత్వ భూముల్లో ఉన్న ఇంటి నంబర్లు వివరాలు అందించాలని మున్సిపల్ కమిషనర్లను కోరారు.

టాస్క్‌ఫోర్స్ చర్యలు చేపట్టాలి

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రికార్డుల్లో ఉన్న ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూమిగానే ఉండాలని, రెవెన్యూ రికార్డుల్లో, క్షేత్ర పరిధిలో రెవెన్యూశాఖ ఆధీనంలో ఉండాలన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ తగిన చర్యలు చేపట్టి తహసీల్దార్ సహకారంతో ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను గ్రామవారీగా సర్వేనంబర్ల వారీగా చెక్ చేసి పది రోజుల్లోగా నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎక్కడా ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, హెచ్ఎండీఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు, ల్యాండ్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

నీటి వనరులను పరిరక్షించాలి: కలెక్టర్

సంగారెడ్డి, జనవరి 23: జిల్లాలోని హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న నీటి వనరులు ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేలో నీటిపారుదల, హెచ్ఎండీఏ, మైన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పొల్యూషన్ బోర్డు, రెవెన్యూ, పంచాయతీ, హెచ్ఎండీఏ ఏరియా మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లతో నీటి వనరుల రక్షణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలన్నారు. రెవెన్యూశాఖ దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో ఉన్న చెరువులు ఇరిగేషన్ శాఖ ఆధీనంలో ఉండాలని, మున్సిపల్ ప్రాంతాల చుట్టుపక్కల ఉన్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, హెచ్ఎండీఏ ఈఈ, డీఈలు, నీటిపారుదల శాఖ ఎస్ఈ, ఈఈ, ఏడీ మైన్స్, డీపీవో, సంగారెడ్డి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సర్వే అండ్, ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, పొల్యూషన్ బోర్డు ఈఈలు పాల్గొన్నారు.

కత్తిసాములో శ్రీవల్లికి బంగారు పతకం

రామచంద్రాపురం, జనవరి 23: భారతీ నగర్ డివిజన్ మ్యాక్‌సొసైటీకి చెందిన లంబుచేతన శ్రీవల్లి కత్తిసాములో బంగారు పతకం సాధించింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఖేల్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కిక్ బాక్సింగ్ ఉమెన్ లీగ్ విభాగంలో క్రియేటివ్ వెపన్(కత్తిసాము) పోటీల్లో శ్రీవల్లి అద్భుతంగా రాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి మంగళవారం తన నివాసంలో క్రీడాకారిణి శ్రీవల్లిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

బంగారు పతకం సాధించిన శ్రీవల్లిని సన్మానించిన కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థి

బొల్లారం, జనవరి 23: రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు బొల్లారం ఆదర్శ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థి జ్ఞానేశ్వర్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మంగళవారం తెలిపారు. తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాఠశాల విద్యార్థి జ్ఞానేశ్వర్ అద్భుత ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు అపరంజితను ప్రిన్సిపాల్ అభినందించారు.

వైఎస్సార్ కాలనీలో పర్యటించిన చైర్‌పర్సన్

బొల్లారం, జనవరి 23: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజారాణి, కమిషనర్ సంగారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఎదుర్కొంటున్న నీటి కొరతను స్థానికులు చైర్‌పర్సన్‌కు విన్నవించారు. నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సతీశ్, ఏఈ శ్రీకాంత్, సిబ్బంది ప్రశాంత్, స్థానికులు వినోద్, వీరారెడ్డి, రఘు పాల్గొన్నారు.

డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జహీరాబాద్, జనవరి 23: డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జహీరాబాద్ యూనిట్ రవాణా శాఖ అధికారి జయప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. మద్యం తాగి అతి వేగంగా వాహనాలు నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపే వారు ప్రధాన చౌరస్తాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సూర్యనారాయణ, ఆర్టీసీ అధికారి సంతోశ్, ఎల్‌అండ్‌టీ పెట్రోలింగ్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

రోడ్డు వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంవీఐ జయప్రకాశ్‌రెడ్డి

అందోల్-జోగిపేట అభివృద్ధికి కృషి

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

అందోల్, జనవరి 23 : అందోల్, జోగిపేట అభివృద్ధికి కృషి చేస్తానని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం జోగిపేటలో ఎస్ఎస్‌కే(పట్కర్) సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందోల్, జోగిపేట ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జంట పట్టణాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పట్కర్ సంఘం భవనం కోసం కావాల్సిన నిధులు మంజూరు చేయడంతో పాటు తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం సంఘం నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

కార్యక్రమంలో ఆర్డీవో పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డీటీ మధుకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు సుమిత్రాసత్యం, సురేందర్‌గౌడ్, సత్యనారాయణ, రంగసురేశ్, నాగరాజు, దుర్గేశ్, చందర్ నాయక్, రేఖాప్రవీణ్, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు వెంకటేశం, రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎస్ఎస్‌కే సంఘం అధ్యక్షుడు నాగరాజు, సంఘం నాయకులు గోపీనాథ్, నందకుమార్, జగన్నాథం, చందర్ పాల్గొన్నారు.


జోగిపేటలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

సంగారెడ్డి, జనవరి 23: జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని మంత్రి నివాసంలో కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతితో డైరీ విడుదల చేయించారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వట్‌పల్లి, జనవరి 23 : మండల పరిధిలోని పోతులబొగుడ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లిక మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి 6నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు పరీక్ష రుసుము ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125, ఓసీ విద్యార్థులకు రూ.200 చెల్లించాలని సూచించారు.

వైద్యశిబిరం విజయవంతం

కోహీర్, జనవరి23: కోహీర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ దవాఖాన వైద్యబృందం తమ సిబ్బంది తో కలిసి కోహీర్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రత్నయ్య, పాపిరెడ్డి, బసప్ప, బస్వరాజ్ పాల్గొన్నారు.

నేడు యోగా శిక్షణ శిబిరం

అందోల్, జనవరి 23: జోగిపేటలోని శ్రీకృష్ణ గోశాలలో బుధవారం నుంచి వారం రోజులపాటు ఉచిత యోగా శిక్షణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఉదయం 5:30నుంచి 7గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తారని, ఆసక్తి గలవారు శ్రీకృష్ణ గోశాలలో సంప్రదించాలని సూచించారు. ఉదయం 11గంటలకు స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు, సాయంత్రం 5 నుంచి 6:30 వరకు వాసవి కల్యాణ మండపంలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.

స్వచ్ఛందంగా బంద్

హత్నూర, జనవరి 23: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ దౌల్తాబాద్‌లో మంగళవారం వ్యాపార, వాణిజ్య సముదాయాలను నిర్వాహకులు స్వచ్ఛందంగా మూసివేశారు. సోమవారం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన శ్రీరామ పల్లకీసేవ పై గుర్తు తెలియని దుండగులు బూటు విసరడంతో అర్ధరాత్రి వరకు శ్రీరామ భక్తులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పల్లకీసేవపై దుశ్చర్యకు పాల్పడినందుకు నిరసనగా మంగళవారం వ్యాపార, వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందగా మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పికెటింగ్ నిర్వహించారు.

దుకాణాలను మూసివేసిన వ్యాపారులు

జాతరలు..తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, జనవరి 23: మన జాతరలు తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో రెండురోజులుగా జరుగుతున్న మల్లన్న జాతరలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అగ్నిగుండాల కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు.

కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ రాయుని రమామల్లేశ్, ఉపసర్పంచ్ గణేశ్, మాజీ సర్పంచ్ రాములుయాదవ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బత్తుల మహేశ్, చెక్క కృష్ణాగౌడ్, ఆది రామకృష్ణ, సాయిగౌడ్, కార్మిక నాయకుడు మహేశ్, ఆకుల నరేశ్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాళ్లకత్వ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

జహీరాబాద్, జనవరి 23 : రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేయడం లేదని, 'సరిహద్దులో గేట్లు ఎత్తేశారు' అనే వార్త నమస్తేతెలంగాణ పత్రికలో ప్రచురితం కావడం విదితమే. దీంతో సంగారెడ్డి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు.

మంగళవారం 65వ జాతీయ రహదారిపై చిరాగ్‌పల్లిలో ఉన్న సరిహద్దు ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద ఉదయం కర్ణాటక, మహారాష్ట్ర, గోవావైపు నుంచి వస్తున్న వాహనాలు, ట్రావెల్స్ బస్సులను సిబ్బంది ముమ్మరంగా తనిఖీ చేశారు.

చిరాగ్‌పల్లి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

దుర్గేశ్వర్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే


దుర్గేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, జనవరి 23: దుర్గేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సన్మానించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన హత్నూర గ్రామానికి చెందిన దుర్గేశ్వర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో ఎమ్మెల్యే దుర్గేశ్వర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ప్రైవేట్ కళాశాలల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నరేందర్, నాయకులు మధుసూదన్‌గౌడ్, వెంకటేశం గౌడ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చౌటకూర్, జనవరి 23: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం తెల్లవారుజామున శివంపేట శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కాటేదాన్ నుంచి లారీలో గుజరాత్‌కు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో జోగిపేట రహదారిపై తనిఖీ చేపట్టగా రేషన్ బియ్యం ఉన్న లారీని గుర్తించి సీజ్ చేశామన్నారు. డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మోర్గిలో ఘర్షణ

నాగల్‌గిద్ద, జనవరి 23: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం మోర్గి గ్రామంలో మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నలుగురు యువకులు కాషాయజెండాను అవమానపర్చి వీడియోను సోషల్‌మీడియాలో వైరల్ చేయడంతో యువకులను పట్టుకొని గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితులను అదుపులోని తీసుకున్నారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD
O.S.No. 274 OF 2022
Between
Arun Sagar & Others ...Petitioners
AND
Anusujamma & Others ...Respondents
PUBLIC NOTICE
To,
As per the order of the Hon'ble Junior Civil Judge court at Zaheerabad vide in I.A.No. 1954 of 2023 in O.S.No.274 of 2022, the following person is parties as defendant No.6.
Chittempally Narsimulu S/o. Chittempally Bhavani, Aged Major, Occ: Agriculture, R/o. Digwal Village, Koheer Mandal, Sangareddy District, Telangana State.
Take notice that Petitioner filed the above suit for Partition and separate possession against you i.e., Defendant No.6 before the said Hon'ble Court. The case is posted on 31-01-2024. for appearance before the said court on the said date at 10.30 a.m. if anyone has any clam or objection appear before Honourable Junior Civil Judge Court At Zahirabad